RNI-TELTEL/2017/72695

# శుభ తెలంగాణ

4 జూలై 2023

మంగళవారం | మేడ్చల్

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

సంపుటి : 6, సంచిక :119

వెల: 4 రూ/.

Website:
www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## గిరిజన జీవితాల్లో వెలుగులు నింపిన సీఎం కేసీఆర్

కెసిఆర్ చిత్తశుద్ధితోనే పట్టాల పంపిణీ

పోడు భూములకు పట్టాలు ఇవ్వడమే కాదు సాగు భూములుగా మార్చేందుకు తోడ్పాటు అందిస్తాం.

ఏ రాష్ట్రాలలో అమలు కాని పథకాలు తెలంగాణలో సాధ్యం.

కేంద్ర ప్రభుత్వ విధానాలతోనే పట్టాల పంపిణీ ఆలస్యం.

మంత్రి శ్రీమతి సత్యవతి రాథోడ్...



వివరాలు 2లో..

## ప్రతిపక్ష కూటమిలో కోవర్టులా?



బీజేపీ వ్యతిరేక కూటమిలో ఉంటూనే ఆ పార్టీకి అనుకూల నిర్ణయాలు

పట్నా సమావేశంలో పాల్గొన్న అఖిలేశ్ తాజాగా హైదరాబాద్‌లో కేసీఆర్‌తో భేటీ

కూటమిలో బీఆర్ఎస్‌కు చోటు లేదని రాహుల్ ప్రకటించిన మరుసటి రోజే..

ఈ వైరుధ్యం వెనకున్న మతలబేంటి?

బీజేపీపై విమర్శలు తగ్గించిన కేసీఆర్

లిక్కర్ కుంభకోణం కేసు ఊసెత్తని బీజేపీ

వివరాలు 2లో..



# హిట్లర్ ప్రభుత్వం వద్దు

- మా వేదికలు అలాంటివి కావు
- కాంగ్రెస్ లో స్వేచ్ఛ, స్వంతంత్రాలు ఎక్కువ
- వచ్చే ఎన్నికల్లో 100 సీట్లు గెలుస్తాం
- బీఆర్ఎస్ ను బొంద పెడుతాం
- బహిరంగ సభకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారు
- తట్టుకోలేకే అనేక విమర్శలు చేస్తున్నారు
- విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నేత పొంగులేటి శ్రీనివాస రెడ్డి

హైదరాబాద్(శుభ తెలంగాణ): భయంతో కూడిన హిట్లర్ లాంటి వేదికలు తమవి కావని, ప్రజలు హిట్లర్ పాలించే ప్రభుత్వాలు కోరుకోవడం లేదని.. కాంగ్రెస్ లో స్వేచ్ఛ, స్వతంత్రాలు ఎక్కువని ఖమ్మం మాజీ ఎంపీ, కాంగ్రెస్ నేత పొంగులేటి శ్రీనివాస రెడ్డి అభిప్రాయ పడ్డారు. సోమవారం ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బహిరంగ సభకు భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులకు, నాయకులకు, తన అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10 కి 10 కాదు రాష్ట్రవ్యాప్తంగా 100 సీట్లు గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని, బీఆర్ఎస్ ను బొంద పెడుతామని ధీమా వ్యక్తం చేశారు. తాను ఇంతకాలం పదవులు లేకున్నా ప్రజల్లోనే ఉన్నానని, అనేక సమావేశాలు ఏర్పాటు చేసి వారి కష్టసుఖాల్లో పాలు పంచుకున్నాని తెలిపారు. అనేక మంది అభిప్రాయాలు తీసుకున్నాకే కాంగ్రెస్ లో చేరానని చెప్పారు. తాను జనంలోనే ఉన్నా కాబట్టి తనకు రిటర్న్ గిఫ్ట్ గా అంతమంది వచ్చి సభను విజయవంతం చేశారన్నారు. ఉమ్మడి జిల్లా నాయకులంతా కలిసి పనిచేశారని, వివిధ రాష్ట్రాలనుంచి సీఎంల ను రప్పించుకుని గతంలో ఇక్కడ జరిగిన బీఆర్ఎస్ సభకు.. ఇప్పుడు జరిగిన పొంగులేటి సభకు తేడా

వివరాలు 2లో..

## శరద్ పవార్ కు సోనియా గాంధీ ఫోన్ కాల్

- మద్దతు తెలిపిన కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్ పర్సన్
- అంతకుముందు ఎన్సీపీ చీఫ్ తో మాట్లాడిన ఖర్గే, రాహుల్
- పార్టీలో తిరుగుబాటు వివరాలను ఆరా తీసిన నేతలు



హైదరాబాద్(శుభ తెలంగాణ): నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) లో తిరుగుబా టు నేపథ్యంలో పార్టీ చీఫ్ శరద్ పవార్ తో కాంగ్రెస్ చైర్ పర్సన్ సోనియా గాంధీ మాట్లాడారు. ఈమేరకు ఆదివారం

వివరాలు 2లో..

## పెళ్లి కాని వాళ్లకు పెన్షన్



- హర్యానా ప్రభుత్వం వినూత్న నిర్ణయం
- 45-60 ఏళ్ల వయసున్న పెళ్లి కాని వారికి పెన్షన్
- నెల రోజుల్లోగా కొత్త పథకం తీసుకొస్తామన్న సీఎం ఖట్టర్

వివరాలు 2లో..

## ముగిసిన కేంద్ర మంత్రి వర్గ సమావేశం .. కీలక అంశాలపై చర్చ

హైదరాబాద్(శుభ తెలంగాణ): ప్రధాని మోడీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ సమావేశం ముగిసింది. కొత్తగా నిర్మించిన ప్రగతి మైదాన్ కన్వెన్షన్ సెంటర్ లో దాదాపు 4 గంటల పాటు ఈ సమావేశం సాగింది. పార్టీ, ప్రభుత్వ అంశాలపై ప్రధానంగా చర్చించింది కేబినెట్. ఈ భేటీలో ముఖ్యంగా తొమ్మిదేళ్ల పాలనతో పాటుగా తెలంగాణతో పాటుగా ఐదు రాష్ట్రాల్లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలపై చర్చించారని సమాచారం. ఈ అసెంబ్లీ ఎన్నికలకు ఐదు రకాల వ్యూహాలతో ముందుకు వెళ్లాలని చర్చించినట్లుగా తెలుస్తోంది కేబినెట్ సమావేశం ఫలప్రదంగా జరిగిందని మోడీ ట్వీట్ చేశారు. విధానపరమైన నిర్ణయాలపై చర్చించినట్టు ప్రధాని ట్విట్టర్‌లో పేర్కొన్నారు. అలాగే ఈ కీలక భేటీకి సంబంధించిన ఫొటోలను ఆయన షేర్ చేశారు. మంత్రి మండలిలో మార్పులు, చేర్పులు ఉంటాయని ప్రధానంగా ప్రచారం జరిగింది. 2019లో రెండోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టాక మోడీ ఇప్పటివరకు ఒక్కసారి మాత్రమే కేంద్రమంత్రి మండలిని విస్తరించారు.



## ఓ సైకో మంత్రి సభను అడ్డుకునే ప్రయత్నాలు చేశాడు

గాంధీ కుటుంబం దేశం కోసం ప్రాణాలర్పించిందన్న రేవంత్ రెడ్డి

తెలంగాణలో పర్యటించే అర్హత రాహుల్ గాంధీకి కాకుండా ఇంకెవరికి ఉందని ప్రశ్న

కాళేశ్వరం ప్రాజెక్టు ఓ తెల్ల ఏనుగు అని వ్యాఖ్యానించిన టీపీసీసీ చీఫ్



హైదరాబాద్(శుభ తెలంగాణ): దేశంకోసం ప్రాణాలు అర్పిం చిన కుటుంబా నికి తెలంగాణ లో పర్యటించే అర్హత లేదన డం బీఆర్ఎస్ అవివేకమని టీపీసీసీ అ ధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. ఖ మ్మంలో నిర్వహించిన సభను

వివరాలు 2లో..


## ఉస్మానియా ఆసుపత్రిలో పరిస్థితి దారుణం.... కొత్త భవనం నిర్మించాల్సిందే

- ఉస్మానియా ఆసుపత్రిని పరిశీలించిన తమిళిసై, ఆసక్తికర వ్యాఖ్యలు
- ఆసుపత్రి విషయంలో చొరవచూపిన కోర్టును అభినందిస్తున్నట్లు చెప్పిన గవర్నర్
- ఉస్మానియాలో టాయిలెట్లు దారుణంగా ఉన్నాయని ఆవేదన
- ఎవరినీ తప్పుబట్టేందుకు రాలేదని గవర్నర్ వ్యాఖ్య
- ఉస్మానియా ఆసుపత్రికి కొత్త భవనాన్ని నిర్మించాలని సూచన

వివరాలు 2లో..



## తగ్గనంటున్న టమాటా ధర... కిలో రూ.160



- మండిపోతున్న టమాటా ధర
- గత కొన్ని రోజులుగా కిలో ధర రూ.100
- ఇప్పుడు రూ.150కి పైనే పలుకుతున్న టమాటా
- మధ్యప్రదేశ్ లో కిలో టమాటా రూ.160

హైదరాబాద్(శుభ తెలంగాణ): దేశవ్యాప్తంగా టమాటా ధరలు భగ్గుమంటున్నాయి. సామా న్యుడు టమా టాలు కొనే పరిస్థితి కనిపిం చడం లేదు. గత కొన్ని రోజులుగా కిలో రూ. 100 పలికిన

వివరాలు 2లో..

## మంత్రి మల్లారెడ్డిని నిలదీసిన జవహర్ నగర్ ప్రజలు

సొంత మేడ్చల్ నియోజకవర్గంలో తప్పని తిప్పలు

నాడు మేడ్చల్ జిల్లా అడ్రస్ పల్లి

నేడు జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో





**మేడ్చల్ /కాప్రా జులై 2 (శుభ తెలంగాణ):** కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి కి మరోసారి నిరసన సొంత నియోజకవర్గ ప్రజల నుంచే ఆయనకు చేదు అనుభవం ఎదురయింది జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ని ఒకటవ డివిజన్లో 25 లక్షల నిధులు కేటాయించి కోటి రూపాయల నిధులు కేటాయించామని ప్రచారం చేసుకోవడమేంటని స్థానిక ప్రజలు కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డిని మేయర్ మేకల కావ్యను కో ఆప్షన్ సభ్యులు ఫార్కును నిలదీశారు త్వరలో మీ కాలనీలకు నిధులు కేటాయిస్తామని కాకమ్మ కబుర్లు చెప్పి వెను తిరిగాడు నోబుల్ హై స్కూల్ నుండి గబ్బిలాల పెట్టు వెళ్లే దారి రెండు సంవత్సరాలు గడిచిన రోడ్డు నిర్మాణం పూర్తి కాకపోవడం కార్పొరేటర్ల కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి కాకమ్మ కబుర్లు చెప్పి కాలం సమయపాలన చేయడమే అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గత వర్షాకాలంలో జవహర్ నగర్ లో మూడు రోజులు పలు కాలనీలలో పాదయాత్ర చేపట్టి ఆదివారం మార్కెట్ నుండి శాంతినగర్ వరకు రోడ్డు నిర్మాణం మూడు నెలల్లో పూర్తి చేస్తామని కల్లపేల్లి కబుర్లు చెప్పి ఇప్పటికి కూడా రోడ్డు నిర్మాణం పూర్తి కాలేదని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కోట్ల నిధులు మంజూరు చేస్తున్నమని మంత్రి మల్లారెడ్డి ప్రతి మీటింగ్ లో చెప్పడమే జరుగుతుందని లోతట్టు ప్రాంత కాలనీలలో నిధులు కేటాయించకుండా కోట్ల నిధులు ఎక్కడ పోతున్నాయని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలు కార్పొరేటర్లను కార్మిక మంత్రి చామకూర మల్లారెడ్డి నిలదీస్తామని హెచ్చరించారు.

## పోడు భూముల పంపిణీ రాహుల్ కు కనిపించడం లేదా

- ఈ మిస్ ఫైరింగ్ లో కాంగ్రెస్ పార్టీ కుప్పకూలుతుంది.. రాహుల్ ను తెలంగాణ క్షమించదు: కేటీఆర్
- ఏఐసీసీ అంటే అఖిల భారత కరప్షన్ కమిటీ అని కేటీఆర్ ఎద్దేవా
- ధరణిని ఎత్తేస్తామన్న రాహుల్ ను తెలంగాణ సమాజం క్షమించదని వ్యాఖ్య



వివరాలు 2లో..

## బీఆర్ఎస్ ,కాంగ్రెస్ పార్టీల డిఎన్ఏ ఒక్కటే

- విపక్ష నేతలను కలిసిన అఖిలేశ్ ఈరోజు కేసీఆర్‌ను కలిశారు: కిషన్ రెడ్డి
- అఖిలేశ్, కేసీఆర్ భేటీతో ఎవరికి ఎవరు బీ టీమో తెలుస్తుందని వ్యాఖ్య
- కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు కుటుంబ పార్టీలేనని విమర్శ
- ఈ రెండు పార్టీలు గతంలో పొత్తు పెట్టుకున్నాయన్న కేంద్రమంత్రి



వివరాలు 2లో..

# హిట్లర్ ప్రభుత్వం వద్దు

- మొదటి పేజీ తరువాయి
గమనించాలన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రాకతో సభలో జోష్ పెరిగిందని, భారీకేడ్లు తోసుకుంటూ వచ్చి యువకులు రాహుల్ గాంధీ స్పీచ్ విన్నారని తెలిపారు.

**అనేక ఇబ్బందులు సృష్టించారు.. అయినా..**

సభకు జనాన్ని రాకుండా అధికార పార్టీ నాయకులు అనేక ఇబ్బందులు సృష్టించారని, ఎక్కడికక్కడ చెక్ పోస్టులు ఏర్పాటు చేసి అడ్డుకున్నారని తెలిపారు. అయినా పార్టీ మీద, తన మీద ఉన్న ప్రేమతో లక్షలాది ప్రజలు హాజరయ్యారని చెప్పారు. తన కూతురి వివాహ రిసెప్షన్ కోసం సాగర్ కాల్వ బ్రిడ్జి మీద ఏర్పాటు చేసి వంతెనను తీసేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేస్తే.. హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నామని పేర్కొన్నారు. కష్టాల్లో ఉన్న ఆర్టీసీ ని ఆదుకుందామని మేము భావించి బస్సులు అడిగితే ముందు ఇస్తామని తరువాత ఇవ్వడం కుదరదని చెప్పడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. అయినా ప్రజలు వివిధ రూపాల్లో సభకు వస్తుంటే అడ్డుకోవడం వారి దిగజారుడుతనానికి నిదర్శమన్నారు. బీఆర్ఎస్ సభలు పెడితే అధికార యంత్రాంగాన్ని మొత్తం ఉపయోగించుకుంటుందని, తాము సభలు పెడితే కనీస సౌకర్యాలు కల్పించలేదని ఆరోపించారు. జాతీయ పార్టీ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వస్తుంటే పోలీసులు సభ వద్ద ఉండకుండా చెక్ పోస్టులు ఏర్పాటు చేసి అక్కడ కాపలాగా ఉన్నారని ఫైర్ అయ్యారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ కుమారుడు రాహుల్ గాంధీ సభకు వస్తుంటే ముఖ్యమంత్రి, డీజీపీ, సీపీ ఇచ్చే మర్యాద ఇదేనా అంటూ దుయ్యబట్టారు. సభ సక్సెస్ అయిందని అన్ని పత్రికలు, చానళ్లలో పేర్కొంటే.. అధికార పత్రిక, ఛానల్ మాత్రం కరపత్రంలా మారి కల్పిత కథలతో వారికి అనుకూలంగా డబ్బా కొట్టుకుందన్నారు.

**వారికి కంటివెలుగు అద్దాలు అవసరం..**

అధికార పార్టీలో తనకు సరైన గౌరవం లభించడం లేదని ఓ మంత్రి షిండే అవతారం ఎత్తుదామని ప్రయత్నించడం కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో పింఛన్ పెంచాలని మంత్రులు డిమాండ్ చేస్తున్నారని వారి సలహాలు తీసుకునే స్థాయిలో కాంగ్రెస్ పార్టీ లేదని అభిప్రాయపడ్డారు. అక్కడ ఉన్న పరిస్థితులకు అనుగుణంగా రానున్న కాలంలో తగిన నిర్ణయాలు తీసుకుంటామని వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో అవినీతి జరిగిందని తాము చెప్పడం లేదని, కాగ్ నివేదికలోనే ఈ విషయం వెల్లడించందని తెలిపారు. సభకు జనాలు రాలేదని బీఆర్ఎస్ మంత్రులు ప్రెస్ మీట్లు పెట్టి మరీ చెబుతున్నారని, వారికి కామెర్లు వస్తే తామేమి చేస్తామని సెటైర్ వేశారు. జనాలు కనపడకపోతే 'కంటివెలుగు' అద్దాలు ధరించి చూడాలని హితవు పలికారు. ఈ విలేకరుల సమావేశంలో కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, మువ్వా విజయ బాబు, తుళ్ళూరి బ్రహ్మయ్య, బొర్రా రాజశేఖర్, డాక్టర్ రాజా రమేష్, ఎన్నారై ఝాన్సీ రెడ్డి,
జారె ఆది నారాయణ, కొండూరు సుధాకర్, వూకంటి గోపాల్ రావు, విజయ భాయి, సుతగాని జైపాల్, ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి తదతరులు ఉన్నారు.

# గిరిజన జీవితాల్లో వెలుగులు నింపిన సీఎం కేసీఆర్

**సీకే న్యూస్ హైదరాబాద్ :**దేశానికి స్వతంత్రం వచ్చి 75 ఏళ్ల చరిత్రలో పోడు రైతులకు హక్కులు కల్పించేందుకు ఏర్పాటుచేసిన పోడు హక్కుల చట్టం ఏర్పాటు చేసిన నాటి నుండి ఇప్పటివరకు గత ప్రభుత్వాలు మూడు లక్షల ఎకరాలకు పట్టాల పంపిణీ చేస్తే సీఎం కేసీఆర్ 9 ఏళ్ల పరిపాలనలోనే ఒకే రోజు 4 లక్షల 6వేల 369 ఎకరాల పోడు భూములకు పట్టాలను అందించారని రాష్ట్ర గిరిజన, స్త్రీ – శిశు సంక్షేమ శాఖల మంత్రి శ్రీమతి సత్యవతి రాథోడ్ గారు అన్నారు. సోమవారం మంత్రి సమ్మక్క సారక్క తాడ్వాయి మండలం మేడారం గ్రామంలోని గిరిజన సంక్షేమ శాఖ ఇంగ్లీష్ మీడియం పాఠశాల లో జిల్లా కలెక్టర్ యస్. క్రిష్ణ ఆదిత్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ములుగు జిల్లా కు చెందిన పోడు భూముల సాగు దారులకు అటవీ (పోడు భూముల) హక్కు పత్రాలు, జిల్లాలో ప్రభుత్వ నిషేధిత సంస్థల్లో పనిచేస్తూ లొంగిపోయిన కుటుంబాలకు ఇళ్ల స్థలాల పంపిణీ కార్యమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.
ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సేవాలాల్, కొమురం భీమ్ చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు.
ములుగు జెడ్ పి చైర్ పర్సన్ బడే నాగ జ్యోతి, రెడ్కో చైర్మన్ ఏరువ సతీష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య,అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటిడిఏ పీ ఓ అంకిత్, ఓఎస్ డి అశోక్ కుమార్, గ్రంథాలయ చైర్మన్ గోవింద్ నాయక్, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు పల్ల బుచ్చయ్య, మహబూబాబాద్ పార్లమెంట్ మాజీ సభ్యుడు అజ్మీరా సీతారాం నాయక్ లతో కలిసి లబ్ధిదారులకు పట్టాల పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ.... రాష్ట్రంలోని గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు సీఎం కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం పోడు భూములకు హక్కు పత్రాలను అందిస్తూ రైతుబంధు, రైతు బీమా పథకాలను వర్తింపజేసే కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున చేపట్టిన పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని చూస్తుంటే మేడారం మహా జాతరను తలపిస్తున్నదని అన్నారు. అర్హులైన ప్రతి సాగుదారునికి హక్కు పత్రం అందాలనే ప్రభుత్వ ధ్యేయమన్నారు. గిరిజన రైతులకు పోడు పట్టాలను అందించడంతోపాటు అర్హులైన గిరిజనేతర రైతులకు సైతం పట్టాలు కచ్చితంగా ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించిన ఏకైక కలెక్టర్ ములుగు జిల్లా కలెక్టర్ క్రిష్ణ ఆదిత్య అని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో గిరిజనులకు ఎన్నో ఇబ్బందులు తప్పాయ అన్నారు. సీఎం కేసీఆర్ చిత్తశుద్ధి తో తీసుకున్న నిర్ణయాల కారణంగానే పట్టాల పంపిణీ జరుగుతోందన్నారు.
దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కాని విధంగా ఒకే సమయంలో తెలంగాణ రాష్ట్రంలో 1,50,000 కుటుంబాలకు లబ్ది కలిగే విధంగా నాలుగు లక్షల అరవై వేల ఎకరాల భూములకు హక్కుపత్రాలను అందించడం జరిగింది అన్నారు.
పోడు రైతులకు హక్కు పత్రాలను అందించిన అనంతరం రైతుబంధు రైతు బీమా పథకాన్ని వర్తింప చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ 406 కోట్లను వెచ్చించనున్నది అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు తమకు కావలసిన వాటికోసం పోరాటాలు చేసే అవకాశం ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అవసరాలను గుర్తించి అన్ని అవసరాలు తీర్చుతుందన్నారు
పోడు హక్కుల చట్టం ఏర్పడిన నాటి నుండి రాష్ట్రంలో విడుదలవారీగా మూడు లక్షల ఎకరాలకు పట్టాలు అందిస్తే సీఎం కేసీఆర్ రికార్డు స్థాయిలో ఒకే విడతలో నాలుగు లక్షల 6 వేల 369 ఎకరాలకు పట్టాలు అందించారన్నారు
గిరిజన విద్యార్థుల నాణ్యమైన విద్యను అందించేందుకు తగిన వసతులను ఏర్పాటు చేయడంతో మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారన్నారు రాష్ట్రంలో గత 75 ఏళ్లుగా 90 గురుకులాలు ఏర్పాటు చేస్తే సీఎం కేసీఆర్ తొమ్మిదేళ్ల పాలనలో 95 గురుకులాలను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. రాష్ట్రం ఏర్పడిన తొలినాళ్లలో 332 ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు ఉంటే ప్రస్తుతం విద్యార్థుల సంఖ్య లక్ష 30 వేలకు చేరిందన్నారు. గిరిజన గిరిజనేతర రైతులకు అందరికీ పట్టాలు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం దృఢ నిశ్చయంతో ఉందన్నారు. గిరిజనులు ఏవైనా కారణాలతో పత్రాలు పొందనట్లయితే తగిన చర్యలు చేపట్టి హక్కు పత్రాలను అందిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పోడు భూముల చట్టంలోని విధానాలతోనే హక్కు పత్రాలు జరిగిందన్నారు.
సీఎం కేసీఆర్ చట్టంలో వెసులు పాటు కల్పించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినప్పటికీ పట్టించుకోలేదన్నారు. ఏదో ఒక విధంగా అర్హులైన పోడు సాగుదారులందరికీ న్యాయం జరిగేలా కృషి చేస్తామన్నారు గిరిజనేత్తర రైతుల భూముల జోలికి అటవీశాఖ అధికారులు వస్తే ప్రభుత్వం తరఫున అండగా ఉంటామని అన్నారు. గత ప్రభుత్వాలు చేసిన చట్టాలతోనే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తు చేశారు. గత పాలకులు ప్రజల సంక్షేమం కోసం దృష్టి సారిస్తే నేడు ఈ పరిస్థితులు ఉండేవి కావని అన్నారు. తమ పాలనలో అవకాశం ఉన్నప్పుడు ప్రజల సంక్షేమం కోసం పాటుపడని కాంగ్రెస్ నేతలు ఇప్పుడు మాట్లాడుతున్నారన్నారు. రాష్ట్రంలో ఎన్నడూ లేనివిధంగా ఐటీడీఏలను బలోపేతం చేసి ఐఏఎస్ అధికారులు నియమించి గిరిజనులకు సేవలందిస్తానున్నమన్నారు. మూడు సాగుదారులకు ఇచ్చిన భూములను సాగు భూమి మీద మార్చేందుకు ప్రభుత్వం ద్వారా అన్ని పథకాలను వర్తింపజేసేందుకు కృషి చేస్తామన్నారు.ప్రజల కష్టాలను తెలుసుకున్న నేత సీఎం గా ఉండడం తెలంగాణ రాష్ట్ర ప్రజల అదృష్టమని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో ఎంపిపి వాణిశ్రీ, శ్రీనివాస్, శ్రీదేవి, జెడ్పీటీసీ పాయం రమణ, హరిబాబు, భవాని, కో ఆప్షన్ మెంబర్ వలియా బి, మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయ పూజారిలు జగ్గారావు, ఉపేందర్, ఆదివాసులసంఘం అధ్యక్షుడు మహిపాల్, మేడారం సర్పంచ్ బాబురావు, మండల స్పెషల్ ఆఫీసర్ లు ఆర్డీవో రమాదేవి, సీఈఓ ప్రసూనా రాణి, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి, జిల్లా సహకార అధికారి సర్దార్ సింగ్, అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్, డిప్యూటీ డైరెక్టర్ (టిడబ్ల్యు) ఐటిడిఏ పోచం, జిల్లా మెడికల్ %డ% హెల్త్ ఆఫీసర్ అప్పయ్య, ప్రాజెక్ట్ హార్టికల్చర్ ఆఫీసర్ %దీ.ఎ%. రమణ, తహశీల్దార్లు శ్రీనివాస్, సత్య నారాయణ, ఎంపిడి ఓ లు, గిరిజనులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉస్మానియా ఆసుపత్రిలో పరిస్థితి దారుణం....
# కొత్త భవనం నిర్మించాల్సిందే

**హైదరాబాద్ :**ఉస్మానియా ఆసుపత్రిలో పరిస్థితి దారుణంగా ఉందని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. ఆసుపత్రిలోని టాయిలెట్ల నిర్వహణ అధ్వాన్నంగా ఉందని..డోర్లు సరిగా లేవన్నారు. రోజుకు 2వేల మంది ఔట్ పేషెంట్లు వస్తున్నారని... ఆసుపత్రి పైకప్పు పెచ్చులు ఊడి రోగులు బాధపడుతున్నారని చెప్పారు. ఆసుపత్రి జనరల్ వార్డులో కొన్ని ఫ్యాన్లు మాత్రమే పనిచేస్తున్నాయని... ఎండ వేడి తట్టుకోలేక రోగులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఉస్మానియా ఆసుపత్రి కొత్త భవనం కట్టాల్సిన అవసరం ఉందన్నారు. తాను ఎవరినీ తప్పుబట్టేందుకు ఉస్మానియా ఆసుపత్రికి రాలేదని తమిళిసై అన్నారు. న్యాయస్థానంలో వివాదం ఉందని ప్రభుత్వం చేతులు దులుపుకోండం కరెక్ట్ కాదన్నారు. రోగులకు అన్ని సౌకర్యాలు కల్పిచాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నానని చెప్పారు. గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఉస్మానియా ఆసుపత్రిని పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన తమిళిసైకి ఉస్మానియా మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ శశికళ స్వాగతం పలికారు. ఆ తర్వాత ఆసుపత్రి పరిసరాలను, పాత భవనాన్ని పరిశీలించారు. రోగులతో మాట్లాడి..వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉస్మానియా ఆసుపత్రి వైద్యులను గవర్నర్ తమిళిసై అభినందించారు. సౌకర్యాలు లేకున్నా వైద్య సేవలో ఎలాంటి తేడా లేదన్నారు. వైద్యసేవలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. చాలి చాలని స్థలంలోనే వైద్యులు రోగులకు చికిత్స అందిస్తున్నారని కొనియాడారు. ఒకే వార్డులో రెండు మూడు అంత కంటే ఎక్కువ విభాగాలను అడ్జెస్ట్ చేశారని చెప్పారు. ఉస్మానియా ఆసుపత్రి భవనం కట్టి వందల ఏళ్లవుతోందని..ఇప్పటికైనా ప్రభుత్వం నూతన బిల్డింగ్??ను నిర్మించాలన్నారు.
ఉస్మానియా ఆసుపత్రి నూతన భవన నిర్మాణం చేపట్టాలని కోరుతూ గవర్నర్ తమిళిసై ఇటీవలే ట్విటర్‌లో పేర్కొన్నారు.

# ప్రతిపక్ష కూటమిలో కోవర్టులా?

వచ్చే ఏడాది జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని కలిసికట్టుగా ఎదుర్కోవాలని భావిస్తున్న ప్రతిపక్ష కూటమిలో కోవర్టులు ఉన్నారా? ఒక పక్క ఇతర ప్రతిపక్షాలతో వేదికలను పంచుకుంటూనే, మరో పక్క బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారా? ప్రస్తుత రాజకీయ పరిణామాలతో ఈ అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేశ్ యాదవ్ తాజాగా తెలంగాణ ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావును కలుసుకోవడం, మహారాష్ట్రలో ఎన్సీపీలోని కొందరు ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేసి అక్కడి శివసేన (షిండే వర్గం)బీజేపీ ప్రభుత్వంలో చేరడం వంటి పరిణామాలను పరిశీలిస్తే ఈ విషయం అర్థమవుతున్నది. బీజేపీకి వ్యతిరేకంగా ఏర్పడిన ప్రతిపక్ష కూటమి ఇటీవల పాట్నాలో ప్రత్యేకంగా సమావేశమై చర్చించిన విషయం తెలిసిందే. ఈ సమావేశంలో అఖిలేశ్ కూడా పాల్గొన్నారు. ఈ కూటమి తరపున భవిష్యత్తులో జరగబోయే సమావేశాల్లో కూడా అఖిలేశ్ పాల్గొనాల్సి ఉంది. మరో పక్క ఈ కూటమికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దూరంగా ఉన్నారు. ఈ కూటమి సమావేశానికి ఆయనకు పిలుపు కూడా రాలేదు. పైగా ఈ కూటమిలో బీఆర్ఎస్‌కు చోటులేదని, అది బీజేపీకి బీ టీమ్ అని ఖమ్మం సభలో రాహుల్ గాంధీ ప్రకటించిన మరుసటి రోజే సోమవారం విపక్షాల కూటమి ప్రతినిధి అఖిలేశ్ హైదరాబాద్ వచ్చి కేసీఆర్‌ను కలుసుకోవడం విశేషం. వీరి మధ్య ఏ విషయాలపై చర్చ జరిగి ఉంటుందనేది అన్నది చర్చనీయాంశంగా మారింది. బయటకు ఎలా కనిపిస్తున్నా కేసీఆర్ వైఖరి బీజేపీకి అనుకూలంగానే ఉంటుందన్న రాజకీయ విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో అఖిలేశ్ వచ్చి కేసీఆర్‌ను కలుసుకోవడంతో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిణామాలు పరోక్షంగా బీజేపీకి లాభిస్తాయన్న అభిప్రాయం ఉంది. అదే అయితే ప్రతిపక్ష కూటమికి కొంత ఇబ్బందికర పరిస్థితి ఎదురయ్యే అవకాశం ఉంది. మరోపక్క మహారాష్ట్ర రాజకీయ పరిణామాలపై కూడా పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పరోక్షంగా ఆయన అనుమతితోనే పార్టీలో తిరుగుబాటు జరిగిందనే వాదనలు కూడా వినిపిస్తున్నాయి. అదే నిజమైతే ఒక పక్క బీజేపీని వ్యతిరేకిస్తూనే మరో పక్క దానికి మద్దతు పలికినట్టు అవుతుంది.

# పోడు భూముల పంపిణీ రాహుల్ కు కనిపించడం లేదా

**హైదరాబాద్ :**నిన్నటి ఖమ్మం బహిరంగ సభలో బీఆర్ఎస్ ప్రభుత్వంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు గుప్పించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రాహుల్ పై మంత్రి కేటీఆర్ ఘాటుగా ప్రతిస్పందించారు. తమది బీజేపీ బంధువుల పార్టీ కాదని.. కాంగ్రెస్ పార్టీ భారత రాబందుల పార్టీ అని అన్నారు. ఏఐసీసీ అంటే అఖిల భారత కరప్షన్ కమిటీ అని ఎద్దేవా చేశారు. దేశంలో అవినీతికి, అసమర్థతకు.. ఒకే ఒక్క కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. స్కాములే తాచుపాములై మీ యూపీఏను, కాంగ్రెస్ ను దిగమింగిన చరిత్రను ప్రజలు మరిచిపోలేరని అన్నారు. తమ పార్టీ బీజేపీకి బీ టీమ్ కాదని... కాంగ్రెస్ పార్టీకి సీ టీమ్ అంతకన్నా కాదని... కాంగ్రెస్ ను, బీజేపీని ఒంటి చేత్తో ఢీకొట్టే ఢీ టీమ్ బీఆర్ఎస్ అని చెప్పారు. బీఆర్ఎస్ ను నేరుగా ఢీకొనే దమ్ములేక బీజేపీ భుజంపై తుపాకీ పెట్టి మమ్మల్ని కాల్చే కుట్ర చేస్తారా? అని మండిపడ్డారు. ఈ మిస్ ఫైరింగ్ లో ముమ్మాటికీ కుప్పకూలేది కాంగ్రెస్సే అని అన్నారు.
లక్ష కోట్లు వ్యయం కాని కాళేశ్వరం ప్రాజెక్టులో లక్షకోట్ల అవినీతా? అర్థంలేని ఆరోపణలు చేసి.. ప్రజాక్షేత్రంలో ఎన్నిసార్లు నవ్వులపాలవుతారని కేటీఆర్ విమర్శించారు. తెలంగాణ ప్రజలు కోరుతున్నది. నిర్మాణాత్మక ప్రతిపక్షాన్నని... ప్రాజెక్టు నిర్మాణ వ్యయం కూడా తెలియని ప్రతిపక్షాన్ని కాదని అన్నారు. భూములు, భూరికార్డుల చుట్టూ అల్లుకున్న సవాలక్ష చిక్కుముళ్లను విప్పిన ధరణిని ఎత్తివేసి.. మళ్లీ దళారుల రాజ్యం తెస్తామన్న రాహుల్ గాంధీని తెలంగాణ సమాజం ఎప్పటికీ క్షమించదని చెప్పారు. కర్ణాటకలో "అన్నభాగ్య" హామీని గంగలో కలిపి.. ఇక్కడ 4 వేల పెన్షన్ అంటే నమ్మేదెవరని కేటీఆర్ ప్రశ్నించారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన రేషన్ ఇవ్వలేనోళ్లు.. ఇక్కడికొచ్చి డిక్లరేషన్ అంటే విశ్వసించేదెవరని అన్నారు. కర్ణాటకలో బీజేపీని ఓడించింది ఆ రాష్ట్ర ప్రజలే కానీ, కాంగ్రెస్ పార్టీ కాదని చెప్పారు. సమ్మక్క జాతరను తలపించేలా పండుగలా సాగుతున్న పోడు భూముల పంపిణీ రాహుల్ గాంధీకి కనబడటం లేదా అని ప్రశ్నించారు. కంటివెలుగు కింద పరీక్షలు చేయించుకోవాలని ఎద్దేవా చేశారు. తెలంగాణలో నిరంతరం పేదల పక్షాన నిలబడిన పార్టీ బీఆర్ఎస్ అని కేటీఆర్ అన్నారు. బ్రోకర్లు, కబ్జాకోర్ల తరపున నిలబడే పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. కారు స్టీరింగ్ కేసిఆర్ గారి చేతిలో పదిలంగా ఉందని... కానీ, కాంగ్రెస్ పైనే రాహుల్ కు కంట్రోల్ తప్పిందని అన్నారు. తమ తొమ్మిదేళ్ల పాలన వెలుగుల ప్రస్థానమని... గత కాంగ్రెస్ పదేళ్ల పాలన చీకటి అధ్యాయమని దుయ్యబట్టారు.

## శరద్ పవార్ కు సోనియా గాంధీ ఫోన్ కాల్

- మొదటి పేజీ తరువాయి
పవార్ కు ఫోన్ చేసిన సోనియా.. తాజా పరిస్థితులపై చర్చించారు. కాంగ్రెస్ పార్టీ శరద్ పవార్ తోనే ఉంటుందని సోనియా స్పష్టం చేశారు. మహారాష్ట్రలో తాజా రాజకీయ పరిణామాలపై ఈ సందర్భంగా చర్చించినట్లు కాంగ్రెస్ పార్టీ వర్గాలు వెల్లడించాయి. అంతకుముందు కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, మాజీ చీఫ్ రాహుల్ గాంధీ కూడా శరద్ పవార్ కు ఫోన్ చేసి మాట్లాడారని కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కేసీ వేణుగోపాల్ వివరించారు. కాగా, పార్టీలో అజిత్ పవార్ తిరుగుబాటుపై శరద్ పవార్ స్పందిస్తూ.. ఇలాంటి తిరుగుబాట్లు తనకు కొత్త కాదని ఎన్సీపీ చీఫ్ శరద్ పవార్ పేర్కొన్నారు. తనను వదిలి వెళ్లిన కొంతమంది నేతల భవిష్యత్తును తలచుకుంటే బాధ కలుగుతోందని అన్నారు. జరిగిన దానికి ఎలాంటి విచారం లేదని చెప్పిన శరద్ పవార్.. పార్టీ బలోపేతానికి పనిచేస్తానని వివరించారు. ఒకటి రెండు రోజుల్లో కాంగ్రెస్ పార్టీ, శివసేన (యూబీటీ) నేతలతో కలిసి భవిష్యత్ కార్యాచరణపై చర్చిస్తామని తెలిపారు. ఓట్లేసి తమను గెలిపించిన సామాన్య ప్రజలే తమ బలమని శరద్ పవార్ పేర్కొన్నారు.

## తగ్గనంటున్న టమాటా ధర... కిలో రూ.160

- మొదటి పేజీ తరువాయి
టమాటా, దేశంలోని పలు ప్రాంతాల్లో ఇప్పుడు రూ.150 కూడా దాటిపోయింది. మధ్యప్రదేశ్ లోని రాయ్సెన్ జిల్లాలో కిలో టమాటా కొనాలంటే రూ.160 చెల్లించాల్సిందే. దేశంలోని మరి కొన్ని ప్రాంతాల్లో టమాటాలు కిలో ఒక్కంటికి రూ.120 నుంచి రూ.150 వరకు పలుకుతున్నాయి. టమాటాల వినియోగం పెరగడం, వేసవి కారణంగా కొరత ఏర్పడడం వంటి కారణాలతో ధరలు మండిపోతున్నాయని అధికారులు చెబుతున్నారు. అనేక రాష్ట్రాల్లో టమాటాలు తగ్గింపు ధరలతో ప్రజలకు అందించేందుకు ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయి. ఏపీలోని రైతు బజార్లలో కిలో రూ.50కే అందించాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించడం తెలిసిందే.

## పెళ్లి కాని వాళ్లకు పెన్షన్..

హర్యానా ప్రభుత్వం సరికొత్త నిర్ణయం తీసుకుంది. పెళ్లి కాని వారికి పెన్షన్ ఇవ్వాలని నిర్ణయించింది. 45-60 ఏళ్ల వయసున్న, పెళ్లి కాని వారిని ఇందుకు అర్హులుగా గుర్తించనుంది. ఈ మేరకు కొత్త పథకం ప్రవేశపెట్టేందుకు సన్నాహాలు చేస్తోంది.
ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ స్వయంగా వెల్లడించారు. నెల రోజుల్లోగా ఈ పథకంపై నిర్ణయం తీసుకోనున్నట్లు ఆయన ప్రకటించారు. కర్నాల్‌లో జరిగిన జన్ సంవద్ కార్యక్రమంలో ఖట్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓ 60 ఏళ్ల పెళ్లి కాని వ్యక్తి మాట్లాడుతూ.. పింఛను దరఖాస్తు విషయంలో తాను సమస్యలు ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. దీనికి సీఎం బదులిస్తూ.. "45 ఏళ్లు పైబడిన వివాహం కాని మహిళలు, పురుషులకు నెలవారీ పింఛను ఇచ్చేలా కొత్త పథకం తీసుకొచ్చేందుకు సన్నాహాలు మొదలుపెట్టాం. నెలరోజుల్లో ఈ పథకాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం" అని తెలిపారు.వృద్ధాప్య పింఛనును కూడా వచ్చే ఆరు నెలల్లో రూ.3 వేలకు పెంచనున్నట్లు సీఎం తెలిపారు. పెళ్లి కాని వాళ్లకు పెన్షన్ పథకానికి అర్హత ఏంటి? ఎంతమందికి ఇస్తారు? వంటి ఇతర వివరాలను సీఎం వెల్లడించలేదు. ఎంత పింఛను ఇస్తారన్నది కూడా స్పష్టం చేయలేదు.

## ఓ సైకో మంత్రి సభను అడ్డుకునే ప్రయత్నాలు చేశాడు

- మొదటి పేజీ తరువాయి
అడ్డుకోవడానికి ఓ సైకో మంత్రి ప్రయత్నాలు చేశాడన్నారు. రేవంత్ హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడుతూ... గాంధీ కుటుంబం దేశం కోసం త్యాగం చేసిందన్నారు. బీఆర్ఎస్ నేతల్లా అవినీతి చేయలేదన్నారు. పదేళ్లు కేంద్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ అధికారంలో ఉన్నప్పటికీ రాహుల్ గాంధీ పదవి తీసుకోలేదన్నారు. గాంధీ కుటుంబం దేశం కోసం ప్రధాని పదవినే త్యాగం చేసిందన్నారు. రాహుల్ గాంధీ కంటే ఇంకెవరికైనా తెలంగాణలో పర్యటించే అర్హత ఉందా? అని ప్రశ్నించారు. రాహుల్ గురించి మాట్లాడే అర్హతే బీఆర్ఎస్ కు లేదన్నారు. ఉపాధిహామీ చట్టం, ఆర్టీఐ, ఆహార భద్రత చట్టంతో పాటు ఓఆఆర్, విమానాశ్రయం, ఫార్మా సంస్థలను కాంగ్రెస్ పార్టీయే తీసుకువచ్చిందన్నారు. తెలంగాణ వచ్చాక ఈ తొమ్మిదేళ్ల కాలంలో కేసీఆర్ కుటుంబం ఆస్తులు అమాంతం పెరిగాయని ఆరోపించారు. 2014 జూన్ 2న కేసీఆర్ కుటుంబం ఆస్తులు ఎంత? 2023 జులై 2 నాటికి వారి కుటుంబం ఆస్తులు ఎంత? దీనిపై చర్చించేందుకు వారు సిద్ధమా? అని సవాల్ చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును రూపొందిస్తే, కేసీఆర్ ప్రభుత్వం రీడిజైన్ పేరుతో కాళేశ్వరం ప్రాజెక్టుగా మార్చారని, కానీ రీడిజైన్ తర్వాత ఆయకట్టు ప్రాంతం ఏమాత్రం పెరగలేదన్నారు. ఈ ప్రాజెక్టు రాష్ట్ర వనరులను కరిగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఓ తెల్ల ఏనుగు అని, దానికి ఎంత ఖర్చు చేసినా సరిపోవడం లేదన్నారు. ఈ మాట తాను అనడం లేదని, కాగ్ నివేదిక పేర్కొందని తెలిపారు. ఈ నివేదికపై చర్చించేందుకు కేటీఆర్, హరీశ్ రావులు సిద్ధమా? అని సవాల్ విసిరారు.

## బీఆర్ఎస్ ,కాంగ్రెస్ పార్టీల డిఎన్ఏ ఒక్కటే


**హైదరాబాద్** ఈరోజు సమాజ్‌వాది పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ తెలంగాణ సీఎం కేసీఆర్ ను కలిశారని, ఇటీవల పాట్నాలోను విపక్ష నేతలతో అఖిలేశ్ భేటీ అయ్యారని, వీరిద్దరి సమావేశాన్ని చూస్తే ఎవరికి ఎవరు బీ టీమో తెలుస్తుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ కుటుంబ పార్టీలేనని, ఆ రెండు పార్టీల డీఎన్ఏ కూడా ఒక్కటేనని విమర్శించారు. ఈ రెండు పార్టీలు గతంలో పొత్తులు పెట్టుకున్నాయని గుర్తు చేశారు. కానీ తమ పార్టీ మాత్రం ఎప్పుడూ కూడా బీఆర్ఎస్ తో కలిసి పోటీ చేయలేదని గుర్తు చేశారు. మరోపక్క, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై కిషన్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ అధ్యక్ష పదవి నుండి పారిపోయిన వ్యక్తి అని ఎద్దేవా చేశారు. అలాంటి రాహుల్ కు బీజేపీని విమర్శించే నైతిక అర్హత లేదన్నారు. తమ పార్టీకి కాంగ్రెస్, బీఆర్ఎస్.. రెండు సమదూరంలోనే ఉన్నాయన్నారు. తాము బీఆర్ఎస్ తో గతంలో కలవలేదని, భవిష్యత్తులోను కలిసే పరిస్థితి లేదన్నారు. కుటుంబ పాలన, అవినితిపై బీజేపీ పోరాటం కొనసాగుతుందన్నారు.

## అప్‌డేట్స్ తెలుసుకోని ఔట్ డేటెడ్ పొలిటీషియన్ రాహుల్ గాంధీ

- మొదటి పేజీ తరువాయి
కూర్చోబెట్టారని చెప్పారు.
"బీఆర్ఎస్ ఎవరికీ బీ టీం కాదు.. మాది పేద ప్రజలకు ఏ టీం. ప్రజల సంక్షేమం చూసే ఏ క్లాస్ టీం. బీజేపీని ఎదుర్కొనే సత్తా కాంగ్రెస్‌కు లేదు. అందుకే దేశాన్ని బీజేపీ కబంధ హస్తాల నుంచి కాపాడేందుకే బీఆర్ఎస్ పుట్టింది. రాష్ట్రంలో పోడు పట్టాల పంపిణీ కళ్లకు కనిపించలేదా..? మేం పట్టాలు పంచినంక మళ్లీ మీరిచ్చేదేంది? అప్‌డేట్ తెలుసుకోని ఔట్ డేటెడ్ పొలిటీషియన్ రాహుల్ గాంధీ. కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తం ఖర్చు మొత్తం 80,321.57 కోట్లు అయితే, అవినీతి లక్ష కోట్లు అని అనడం పెద్ద జోక్. కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తం ఖర్చు రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తోందని, కేంద్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడ ఇవ్వలేదని మీ పార్టీ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్రం సమాధానం ఇచ్చిన విషయం తెలియదా? స్కాముల్లో ఆరితేరిన కాంగ్రెస్ కుంభకోణాల గురించి మాట్లాడడం.. దెయ్యాలు వేదాలు వల్లించడమే. అప్పుడే ముదిగొండ కాల్పులను మరిచిపోయారా? భూములు అడిగితే జైల్లో వేసిన వాళ్ళు, కరెంట్ అడిగితే పిట్టల్లా కాల్చి చంపినోళ్లు ఖమ్మంలో కల్లిబొల్లి కబుర్లు చెప్తే నమ్మే వాళ్ళు ఎవరు లేరు. ఖమ్మం సభ గురించి ఒక్క ముక్కలో చెప్పాలంటే.. పసలేని ఆరోపణలు, ఊకదంపుడు ప్రసంగాలు.. రాసిచ్చిన స్క్రిప్ట్ తో రాహుల్ స్కిట్.." అని హరీశ్ రావు విమర్శలు గుప్పించారు.

## తొర్రూరులో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మీడియా సమావేశం

కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం అభ్యర్థి ఝాన్సీ రెడ్డి



**శుభ తెలంగాణ :**

**అనుమాండ్ల ఝాన్సీ కామెంట్స్ :**

- నన్ను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించినందుకు రాహుల్ గాంధీ కీ, రేవంత్ రెడ్డి కీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు
- తెలంగాణ జన గర్జన సభకు కనీవినీ ఎరుగని రీతిలో ప్రజలు హాజరయ్యారు
- ఖమ్మం సభ పెద్ద ఎత్తున విజయవంతం అయ్యింది
- ఇదే వేవ్ కంటిన్యూ చేస్తూ పాలకుర్తిలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేద్దాం
- ఫిజికల్ గా ఇక్కడే మన పార్టీలో ఉంటూ మెంటల్ గా వేరే పార్టీతో ఉండకండి
- కప్పుకున్న కాంగ్రెస్ పార్టీ కండువాకు రెస్పెక్ట్ ఇవ్వాలని కోరారు Loyal గా పని చేయాలని కోరారు
- రాజకీయాలు నాకు కొత్త కావచ్చు కానీ పాలకుర్తి ప్రజలు నాకు కొత్త కాదు అన్నారు
- పాలకుర్తి ప్రజలకు ఏమి కావాలో నాకు తెలుసు అన్నారు
- బీఆర్ఎస్ పార్టీ నుండి బయటకు వస్తే మేము ఏమి Face చేయాల్సి వస్తుందో అనే సంగ్ధిద్దం అవసరం లేదు
- వచ్చే వారికి కూడా మేము మీతో పాటే ఉంటామనే భరోసా ఇస్తున్నాం అన్నారు
- మీరందరూ బయటకు రావాలి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలని కోరారు.

## ఆషాడ మాస మున్నూరు కాపు బోనాలు

- ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్నూరు కాపు ఆందోల్ నియోజకవర్గం అధ్యక్షులు మున్నూరు మల్లేష్ పటేల్



**శుభ తెలంగాణ :**పుల్కల్ మండల పరిధిలోని పోచారం గ్రామానికి చెందిన మున్నూరు మల్లేష్ పటేల్
ఆదివారం రేగోడు మండల కేంద్రంలోని ఆషాడ మాసం బోనాల ఉత్సవాలను మున్నూరు కాపులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న అనంతరం ఆందోల్ నియోజకవర్గం మున్నూరు కాపు అధ్యక్షులు మల్లేష్ పటేల్ విలేకరులతో మాట్లాడారు.వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో మరియు అందోల్ నియోజకవర్గం లోని ఎమ్మెల్యే ఎన్నికల్లో గెలుపోవటములను నిర్ణయించేది మున్నూరు కాపులేనని మల్లేష్ పటేల్ పేర్కొన్నారు. మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని గత కొంతకాలంగా తాము డిమాండ్ చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన లేదన్నారు. తమ ఓట్లు లేకుండా ఏ పార్టీ కూడా అధికారం లోకి రాలేదన్నారు. నియోజకవర్గంలో 32 వేల ఓటు బ్యాంకు ను కలిగి ఉన్నది కేవలం మున్నూరు కాపులేనని ఆయన స్పష్టం చేశారు. మున్నూరు కాపులకు వారి అభ్యున్నతికి స్పష్టమైన హామీ ఇచ్చే వారికే తమ మద్దతు ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రేగోడు మండల్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు మున్నూరు కిషన్ పటేల్ ఉపాధ్యక్షులు రాధా కిషన్ మరియు గ్రామ మున్నూరు కాపు భారీ ఎత్తున పాల్గొని అమ్మవారికి బోనాలుబోనాలు సమర్పించారు.

## సమాజ సేవకుడికి సముచిత స్థానం

- సేవా రత్న అవార్డు అందుకున్న గోనెల నాని




**(శుభ తెలంగాణ:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం కేంద్రానికి చెందిన గోనెల నాని నిత్యం ప్రజల్లో మమేకమవుతూ నియోజకవర్గ స్థాయిలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మండల మండల యువజన అధ్యక్షుడు, బీఆర్ఎస్ నాయకుడు గోనెల నాని సేవా రత్న అవార్డు అందుకున్నారు.బూర్గంపహాడ్ మండల కేంద్రం లో ఉంటున్న యువజన నాయకుడు గోనెల నాని తన సేవా కార్యక్రమాలు గుర్తించిన రాష్ట్ర ముదిరాజ్ సంఘం. ముదిరాజ్ చైతన్య వేదిక అధ్యక్షులు శివ ముదిరాజ్ రమేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో "పండగ సాయన్న సేవ రత్న" "అవార్డు ఇచ్చే సత్కరించడం జరిగింది.. గోదావరి వరదల సమయంలో నాని చేసిన సేవలకు దేశవ్యాప్తంగా మన్ననలు వచ్చిన విషయం తెలుసుకున్న ముదిరాజ్ సంఘం వారు హైదరాబాదులోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గోనెల నానికి సేవారత్న అవార్డు ఇచ్చి సత్కరించారు... నాని ఎందరో వ్యక్తులకు తాను స్వయంగా రక్తదానం చేయడమే కాకుండా తన మిత్ర బృందంతో కూడా వందల మందికి రక్తదానం చేపించి మానవత్వాన్ని చాటుకున్నారు. కరోనా కష్టకాలంలో ఎందరో అభాగ్యులు, నిరాశ్రయులకు అన్నదానం చేయడమే కాకుండా మండలంలో చాలా కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన సమాజ సేవకుడు... తాను నియోజకవర్గ లో చేసిన విశేష సేవలను గుర్తించి సేవా రత్న అవార్డు అందజేయడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. గోనెల నాని కు పలువురు అభినందనలు తెలిపారు.

# దొంగ పత్రాలు సృష్టించి నా ప్లాట్ ను కాజేయాలని చూస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి.

- ఒకే సర్వే నెంబర్ పైన పలువురికి పర్మిషన్లు ఇస్తున్న వెలికట్ట
- ఈ విషయంపై కక్షగట్టి నన్ను రిమాండ్ కు పంపించిన పోలీసులు.
- బాధితుడు పనస మధు.

**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :**దొంగ పత్రాలు సృష్టించి నా ప్లాటును కాజేయాలని చూస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని.. ఒకే ప్లాట్ హద్దులు చూపిస్తూ సర్వే నెంబర్ వేరు చెబుతూ పలువురికి ఇంటి నిర్మాణాలకు పర్మిషన్లు ఇస్తున్న వెలికట్ట గ్రామపంచాయతీ కార్యదర్శి పై మరియు పాలకవర్గంపై చర్యలు తీసు కోవాలని బాధితుడు పనస మధు ఆవేదన వ్యక్తం చేస్తూ ఆరోపించారు. సోమవారం మహబూ బాబాద్ జిల్లా తొర్రూరు మండల%శీ% వెలికట్ట గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నా ప్లాటును నాకు కాకుండా చేయడం కోసం దొంగ పత్రాలు సృష్టించి ఒకరి పేరు నుండి మరొకరు రిజిస్ట్రేషన్లు చేసుకుంటూ నన్ను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 2019లో ఈ ప్లాటును నేను కొనుగోలు చేసి నా పేరు పై రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందని ఆ ప్లాట్ లో ఇల్లు కట్టుకోవడం కోసం గతంలో వెలికట్ట గ్రామపంచాయతీ నుండి పర్మిషన్ కూడా పొందడం జరిగిందని... ఇప్పుడు మరో వ్యక్తి ఆ ప్లాట్ నాదే అని చెబుతూ హద్దులు నా ప్లాట్ హద్దులు చెబుతూ సర్వేనెంబర్ మాత్రం వేరేది చెబుతూ నా ప్లాట్ ను కాజేయడం కోసం కొంతమంది అధికారుల అండదండలతో నా ప్లాట్ ను కాజేయాలని చూస్తున్నారని ఈ విషయంపై తొర్రూరు స్టేషన్ హౌస్ ఆఫీసర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందని అయినా కూడా ఈ విషయం పట్టించుకున్న దాఖలాలు లేవని అన్నారు. నాకు న్యాయం చేయడం పక్కన పెడితే తొర్రూరు స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్ ఎచ్ ఓ) కక్షగట్టి బెదిరించాలని నాపై కేసు నమోదు చేసి రాత్రికి రాత్రే క్రిమినల్ ను తరలించినట్టు నన్ను రిమాండ్ కు తరలించి నన్ను ఇబ్బందులకు గురి చేశాడని అన్నారు. కోర్టు తగాదా లో ఉన్న ప్లాటును సైతం అధికారులు నాయకుల అండదండలతో ఓ అధికారి బినామీ పేరుపై రిజిస్ట్రేషన్ కూడా చేసుకున్నారని మధు ఆరోపించారు. ఈ విషయంపై వెలికట్ట గ్రామపంచాయతీ కార్యదర్శి మరియు పాలకవర్గానికి నా ప్లాట్ లో ఎవరికి ఇంటి నిర్మాణం కోసం పర్మిషన్లు ఇవ్వవద్దని లాయర్ నుండి వచ్చిన నోటీసులు అందజేశారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శులు వివరణ కోరగా ఈ విషయాన్ని మా పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఆ ప్లాట్ పై ఎవరికి అర్హత ఉందో వారికి మాత్రమే పరిమిషన్లు ఇస్తామని వెలికట్ట గ్రామపంచాయతీ సర్పంచ్ పోసాని పుష్పలీల





ఉపసర్పంచ్ దీకొండ యాకన్న, పంచాయతీ కార్యదర్శి రమేష్ లు తెలిపారు.

## వంతు లఘు చిత్ర పోస్టర్ ను ఆవిష్కరించిన

- తెలంగాణ టూరిజం పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా
- నూతన దర్శకుడు డాక్టర్. రావుల మోహన్ రెడ్డి

**శుభ తెలంగాణ :**ప్రముఖ సినీ దర్శకుడు డాక్టర్. పి.సి ఆదిత్య ప్రధాన పాత్రలో కీర్తి రెడ్డి క్రియేషన్ పతాకంపై నూతన దర్శకుడు డాక్టర్. రావుల మోహన్ రెడ్డి స్వీయ నిర్మాణ సారథ్యంలో రూపొందించిన వంతు లఘు చిత్ర పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ సంఘ సేవకులు ,తెలంగాణ రాష్ట్ర పూర్వ టూరిజం చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త హాజరై పోస్టర్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు సమాజంలో జన్మనిచ్చిన తల్లిదండ్రులను ప్రత్యక్ష దైవాలుగా చూడాల్సిన తరుణంలో వారి వృద్ధాప్యంలో ఉన్న వారికి పట్టెడన్నం పెట్టడం కోసం వంతుల వారిగా పంచుకోవడం దురదృష్టమని వారు తెలిపారు. ఈ విష సంస్కృతిని నివారించడానికి సమాజానికి మంచి సందేశం ఇచ్చి కథని ఎంచుకొని కేవలం ఒకే పాత్ర ద్వారా వంతు లఘు చిత్రాన్ని రూపొందించిన దర్శకుడు రావుల మోహన్ రెడ్డిని ఆయన అభినందించారు. ఈ ట్రైలర్ చూసి డాక్టర్ పి సి ఆదిత్య నటన అద్భుతంగా ఉందని ఆయన అన్నారు. ఇలాంటి మంచి సందేశాత్మక చిత్రాలు సమాజానికి చాలా అవసరమని ఇలాంటి చిత్రాన్ని రూపొందించిన సినీ యూనిట్ సభ్యులందరినీ ఆయన అభినందించారు. అనంతరం దర్శకుడు రావుల మోహన్ రెడ్డి డాక్టర్ పిసి ఆదిత్య ఉప్పల శ్రీనివాస్ గుప్తని ఘనంగా సన్మానించారు.

## విద్యార్థులు ఉచిత బస్సుపాస్లు సద్విని చేసుకోవాలి

- విల్లెజ్ బస్ ఆఫీసర్ సూర్యకాంత్
- విద్యార్థులకు బస్ పాస్ పంపి



**శుభ తెలంగాణ :**ఆర్టీసీ బస్ సర్వీసుల ద్వారా అందించే సేవలు పాఠశాల విద్యార్థులు సద్విని చేసుకోవాలని విల్లెజ్ బస్ ఆఫీసర్ సూర్యకాంత్ అన్నారు.కంగ్టి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం రోజు నారాయణఖేడ్ డిపో మేనేజర్ మల్లెషయ్య అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ విలేజ్ బస్ ఆఫీసర్ సూర్యకాంత ఆధ్వర్యంలో ఉచిత బస్సు పాసులు అందజేశారు. ఈ సందర్భంగా సూర్యకాంత్ మాట్లాడుతూ విద్యార్థులు బస్పాసులు అందించడం పై ప్రత్యేక దృష్టిసరించామని ఆర్టిసి ప్రయాణాన్ని విద్యార్థులు సద్విని చేసుకోవాలనిలని సూచించారు 18 సంవత్సరాల లోపు విద్యార్థినులకు 12 సంవత్సరాల విద్యార్థులకు వివిధ గ్రామాల నుండి పాఠశాలకు హాజరైయ్యే 37 మంది విద్యార్థులకు బస్సు పాసులు అందిచారు.మిగిలిన విద్యార్థులు కూడా తమ బోనఫైడ్ నూ తీసుకొని ఉచిత బస్సు పాసులు కోసం ఆన్ లైన్ లో అప్లై చేస్కవాలని అన్నరు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినిగం చేసుకోవాలని అన్నారు. ఆర్టీసీ సంస్థ చేస్తున్నటువంటి సహకారాన్ని వివరించారు విద్యార్థులు సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం విఠల్ నాయక్ విద్యార్థులు ఉపాధ్యాయ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ స్థలాన్ని లీజుకు ఇవ్వద్దు - కాప్రా సర్కిల్ డెవలప్మెంట్ ఫోరం....

దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు....



**కుషాయిగూడ, జులై 3(శుభ తెలంగాణ)**కాప్రా సర్కిల్ కుషాయిగూడలోని శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి దేవాలయం సమీపంలో ఉన్న దేవాలయం భూమిలో పెట్రోల్ పంపు నిర్మాణానికి లీజుకు ఇవ్వ డాన్ని కాప్రా సర్కిల్ డెవలప్మెంట్ ఫారం తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. దేవాలయానికి చెందిన భూమిలో పెట్రోల్ పంపు నిర్వహణకు లీజును నిలుపుదల చేయాలని సోమవారం కాప్రా సర్కిల్ డెవలప్మెంట్ ఫోరం ప్రతినిధులు దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ముందుగా కుషాయిగూడ లోని పద్మావతి వెంకటేశ్వర స్వామి దేవాలయం కార్యనిర్వహణాధికారి కి ఇచ్చిన వినతి పత్రం లో లీజును నిలుపుదల చేయాలని కోరారు. ఈ సంద ర్భంగా కాప్రా సర్కిల్ డెవలప్మెంట్ ఫోరం ప్రతినిధులు మాట్లాడుతూ కుషాయిగూడ పద్మావతి వెంక టేశ్వర స్వామి దేవాలయానికి చెందిన సర్వే నెంబర్ 321 లో 1,675 చదరపు మీటర్ల స్థలాన్ని ఎంఎస్ అగ్రో లిమిటెడ్ కు 11 ఏళ్ల కాల పరిమితికి పెట్రోల్ పంపుకు లీజుకు ఇస్తున్నారని తెలిపారు. అయితే ఈ స్థలంలో గత 50 ఏళ్లుగా భక్తులు రావణ దహనం, దసరా ఉత్సవా లను ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఆల యానికి వచ్చే భక్తుల వాహనాల పార్కింగ్ కు సైతం ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. భక్తులకు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న ఈ బహిరంగ ప్రదేశాన్ని పెట్రోల్ పంపుకు లీజుకి ఇవ్వటం సరైనది కాదన్నారు . అలాగే పెరుగు తున్న ప్రజలకు, ఆలయానికి వచ్చే భక్తులకు దేవాదాయ శాఖకు చెందిన ఈ స్థలం భవిష్య త్తు అవసరాల దృష్ట్యా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో పెట్రోల్ పంపుకు లీజుకు ఇవ్వవద్దని వారు స్పష్టం చేశారు. ఆధ్యాత్మిక కేంద్రమైన ఈ దేవాలయం స్థలాలను ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చి భక్తుల మనోభావాలను దెబ్బతీయొద్దన్నారు. వెంటనే పెట్రోల్ పంపు లీజు నిర్ణయాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. వినతి పత్రం అందజేసిన గుమ్మడి ప్రసాదు, దొమ్మాటి కిరణ్ కుమార్, డి శ్రీనివాసరావు, జి రోజా రాణి తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో షికిల్ సెల్ అనేమియా వైద్య పరీక్షలు.

విద్యార్థులు ధైర్యంగా ఉండాలి డాక్టర్: యమునా



**మహబూబాబాద్ శుభ తెలంగాణ :**(మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని ప్రభుత్వ బాలికల సెకండరి పాఠశాల, మరియు కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాల విద్యార్థులకు షికిల్ సెల్ అనేమియా వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ బాలికల సెకండరీ పాఠశాలలో 88 విద్యార్థులకు వారి రక్త నమూనాలను సేకరించి వైద్య పరీక్షలు నిర్వహించగా కస్తూర్బా గాంధీ విశ్వవిద్యాలయంలో 49 మందికి విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి వెనువెంటనే వారికి రిపోర్టులను అందజేయడం జరిగిందని, బాలికలు అందరూ పరీక్షలు నిర్వహించుకోవాలని ఎలాంటి భయాలకు ఆందోళనకు గురికావల్సిన అవసరం లేదని పి హెచ్ సి డాక్టర్ యమునా అన్నారు. బాలికలలో రక్తహీనత ఉన్నవారు ఎలాంటి భయాలకు గురికాకుండా పరీక్షలు చేయించుకోవాలని వాటికి మందులు కూడా ఉన్నాయని విద్యార్థులకు డాక్టర్ యమునా ధైర్యం ఇచ్చారు. కార్యక్రమంలో ప్రభుత్వ బాలికల ప్రధానోపాధ్యాయురాలు స్వరూప, హెచ్ ఈ ఓ లోక్య నాయక్, హెల్త్ సూపర్వైజర్ హేమలత, హెల్త్ అసిస్టెంట్ సర్దార్ బాబు, మరియు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## న్యాల్కల్ మండలానికి చెందిన కాంగ్రెస్ మైనారిటీ యువ నాయకులు బీఎస్పీ లో చేరిక....




**జహీరాబాద్,జులై 3,(శుభ తెలంగాణ)**జహీరాబాద్ నియోజకవర్గం లోని న్యాల్కల్ మండలానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు.ఎండీ. అరిఫ్,(బీఎస్పీ) సిద్ధాంతలను నచ్చి సిద్దు రావణ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలో పార్టీని పటిష్ఠంగా బలోపేతం చేయడం కొరకు ప్రతి ఒక్క కార్యకర్త సైనికులుగా పనిచేయాడం లో ముందుంటానని పిలుపునిచ్చారు.మాట్లాడుతూ కులమతాలకతీతంగా బహుజన సమాజ్ పార్టీలో చేరి రాష్ట్రంలో నీలి జెండా ఎగిరే వరకు అవిశ్రాంతంగా పనిచేయాలన్నారు.రాబోయే ఎన్నికలలో జహీరాబాద్ నియోజకవర్గం గడ్డమీద నీలి జెండాఎగురవేయడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు.బడుగు బలహీన వర్గాలకు చెందిన యువకులు బహుజన్ సమాజ్ పార్టీలో చేరాలని,యువకులకు ఎల్లవేళల పార్టీ అండగా ఉంటుందని.ఈ దేశం యొక్క దిశ దశను మార్చే శక్తి సామర్థ్యం యువతలో ఉందని కొనియాడారు. అందుకొరకే యువత రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు.యువత రాజకీయాల్లోకి రావడం వల్ల దేశం యొక్క స్థితిగతులు మారడంతో పాటు అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ,నాయకులు రాహుల్ అసెంబ్లీ కార్యదర్శి, తాటి పల్లి గ్రామ అధ్యక్షులు సీమోను, సీనియర్ నాయకులు బాబురావు, మోజేష్ ,ప్రేమ్ కుమార్ ,బన్నీ తదితరులు పాల్గొన్నారు.

# యువ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

**యాచారం మండల పార్టీ అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్**

**యువకులు పార్టీ కోసం చురుకుగా పనిచేయాలి**



**ఇబ్రహీంపట్నం, శుభ తెలంగాణ :**ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో ఈ నెల 5న నిర్వహించే యువ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్ పిలుపునిచ్చారు. యాచారం మండల కేంద్రంలోని సాయి శరణం గార్డెన్లో మండల యువజన విభాగం అధ్యక్షుడు జాని ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పార్టీ అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్ హాజరైనారు ఈ సందర్భంగా మాట్లాడుతూ..నియోజకవర్గంలో ఐదు వేల మందితో యువ సమ్మేళనం నిర్వహించనున్నట్లు చెప్పారు. యువకులు పార్టీ కోసం పార్టీ నిర్మాణం కోసం ఒక సైనికులుగా పనిచేయాల్సినటువంటి సమయం ఆసన్నమైందని యువత మేల్కోవాలని అన్నారు.యువత, విద్యార్థుల సమస్యల ను పరిష్కరించేది కేవలం బీఆర్ఎస్ ప్రభుత్వమే అని అన్నారు. యాచారం మండలం నుండి 1500 మందితో బైక్ ర్యాలీ ,డిజె సౌండ్ లతో యువత సమ్మేళనానికి బయలుదేరుతున్నట్టు తెలిపారు. కావున అన్ని గ్రామాల అధ్యక్షులు, యువజన విభాగ అధ్యక్షులు కలసి యువకులందరిని సమ్మేళనానికి తీసుకువచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ప్రాచ్య భాష, పిఏసిఎస్ చైర్మన్ తోటి రెడ్డి రాజేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి మల్లేష్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు జర్కోని రాజు, విద్యార్థి విభాగం అధ్యక్షులు నీట్టు జగదీష్, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం ,విద్యార్థి విభాగం మండల అధ్యక్షులు బన్నె శ్రీశైలం ,నియోజకవర్గ ఉపాధ్యక్షులు కాజు మహమ్మద్ ,జిల్లా నాయకులు కల్లూరి శివకుమార్, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బోల్లం పల్లి వెంకటేష్ ,భీమ్ యాదవ్ , బి ఆర్ ఎస్ వి నాయకులు అందే ఆనంద్, దానయ్య ,సాయి ,సంపత్ అమరేందర్, పంది సుధాకర్,గణేష్,వివిధ గ్రామాల అధ్యక్షులు కార్యదర్శులు సీనియర్ నాయకులు అనుబంధ సంఘాల నాయకులు యూత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గురుపౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు



**శుభ తెలంగాణ :**ఆషాడ మాసం సందర్భంగా యాచారం మండలంలోని కుర్మిద్ద గ్రామంలో శ్రీరామ సత్యనారాయణ స్వామి దేవాలయం వద్ద సత్యనారాయణ స్వామి సామూహిక వ్రతాలను తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు హాజరైనారు అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవుని కృపతో మండల ప్రజలు సంతోషంగా ఉండాలని కోరుతున్నారు.దేవాలయంలో భక్తులు సత్యనారాయణ వ్రతం చేశారు. దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. అనంతరం ఆలయ నిర్వాహకులు శాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో టీఎస్ టీటీడీ జిల్లా ఇన్ చార్జి కొండాపురం రాజేశ్,పురోహితులు హరినాథ్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆహార కల్తీ కి పాల్పడితే కఠిన చర్యలు

**ఆహార భద్రత , ప్రత్యేక తనిఖీ అధికారి కళ్యాణ్ చక్రవర్తి**



**శుభ తెలంగాణ ::**సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సహజ సిద్ధమైన రంగులను ఆహార పదార్థాల తయారీలో వాడాలి ఆహార విక్రయదారులు వినియోగదారులకు కల్తీ ఆహార పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆహార భద్రతా మరియు ప్రత్యేక తనిఖీ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి హెచ్చరించారు. బేకరీలు మరియు ఫాస్ట్ ఫుడ్ తయారీదారులు ఘాడమైన రంగులు వాడవద్దని, ఆహార తయారీ ప్రదేశాలలో పరిశుభ్రత పాటించాలని, వంటలు చేసేవారు వ్యక్తిగత పరిశుభ్రత కచ్చితంగా పాటించాలని ఈ సందర్భంగా కోరారు. అనుమానిత నమూనాలను హైదరాబాదులోని నాచారం ల్యాబ్ కు పంపిస్తున్నట్లు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ తమ లైసెన్స్ ని సకాలంలో రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. బిర్యానీలలో సహజ రంగులు మాత్రమే వాడాలని, అసహజ సిద్ధమైన రంగులు పరిమితి దాటి వాడవద్దని సూచించారు. ఆహార పదార్థాల తయారీ దారులు వాటిపై గడువు తేదీ రాసి ఉంచుకోవాలని, నిర్ణీత సమయంలోనే ఉపయోగించే విధంగా చూడాలని అన్నారు. లైసెన్సు లేని వారికి 50 వేల నుంచి 5 లక్షల వరకు జరిమానా ఉంటుందని పేర్కొన్నారు. నాసిరకం ఆహార పదార్థాలు మరియు కల్తీ నిర్ధారణ అయితే ఐదు లక్షల వరకు పెనాల్టీ తో పాటు అమ్మిన వారికి మరియు తయారీ సంస్థలకు కూడా జరిమానా తో పాటుగా ఐదు సంవత్సరాల శిక్ష పడే అవకాశం ఉందని అన్నారు. అనంతరం పలు ఆహార విక్రయ కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆహార భద్రత అధికారి కృష్ణమూర్తి , లతీఫ్ తదితరులు ఉన్నారు.

## ఎమ్మార్వో ఆఫీస్ ముందు ఆత్మహత్యయత్నం చేసిన వృద్ధురాలు..



**డోర్నకల్ శుభ తెలంగాణ :**మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం రాముతండ గ్రామంలో తల్లి బట్టు లక్ష్మి, మతిస్థిమితం లేకపోవడంతో.. పింఛన్ ఫైల్ మీద సంతకం పెట్టాలని డోర్నకల్ ఎమ్మార్వో ఆఫీస్ తీసుకొచ్చిన కుమారుడు శ్రీకాంత్.. తల్లి పేరు మీద ఉన్న ఒక ఎకరం భూమిని రిజిస్ట్రేషన్ చేసుకోవడంతో.. 15 రోజుల తరువాత విషయం తెలుసుకున్న బాధితురాలు డోర్నకల్ ఎమ్మార్వో స్వాతి బిందు నిలదీసింది, ఎమ్మార్వో విషయం తెలిసి కూడా నాకు సమాచారం ఇవ్వకుండా సంతకం పెట్టు అనడంతో నాకు తెలియకుండా రిజిస్ట్రేషన్ చేయించారని బాధితురాలు అవేదన వ్యక్తం చేస్తూ ఎమ్మార్వో ఆఫీస్ ముందు మందు బాటిల్ తో ఆత్మహత్యయత్నం చేసింది తనకు న్యాయం జరగాలని నా కుమారుడు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కన్నీటి పర్వతమయ్యారు..

## మహబూబాబాద్ లో గుడిసెలు తొలగింపు ఉద్రిక్తత



**శుభ తెలంగాణ ::**మహబూబాబాద్ కలెక్టరేట్ సమీపంలోని గుడిసెల తొలగింపు ఉద్రిక్తతకు దారి తీసింది. సర్వే నెంబర్ 255/1 లో ఆరు ఎకరాల భూమిలో నిరుపేదలు వేసుకున్న గుడిసెలను సోమవారం ఉదయం రెవెన్యూ, మున్సిపల్ అధికారులు తొలగించారు. భారీ పోలీస్ బందోబస్తు మధ్య గుడిసెలను తొలగించారు. దీంతో వీరిని నిరుపేద మహిళలను అడ్డుకున్నారు. ఈ క్రమంలో మహిళలకు పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. కాసేపటికే గుడిసెవాసులపై పోలీసులు లాఠీచార్జ్ చేశారు. అనంతరం గుడిసెల వైపు వెళ్ళకుండా అడ్డుకున్నారు. తోపులాటలో పలువురు మహిళలు కిందపడిపోయారు. ఆ ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకోవడంతో పలువురిని పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అధికారులు గుడిసెలను కూల్చివేయడం ఇది ఆరోసారిగా తెలుస్తోంది....



**శుభ తెలంగాణ :**(ఝురాసంగం మండలం రిపోర్టర్ ఇ మల్లప్ప సంగారెడ్డి జిల్లా ).
ఝూరాసంగం మండలం బర్దిపూర్ శ్రీ దత్తగిరి ఆశ్రమంలో గురు పౌర్ణమి సందర్భంగా ఈ రోజు జరిగిన కార్యక్రమంలో టీపీసీసీ నాయకులు వై.నరోత్తం గారు శ్రీ అవదుత్ గిరి మహరాజ్ గారిని శాలువా పూలమాలతో సన్మానించి వారి ఆశీర్వచనాలు పొందడం జరిగింది,ఈ కార్యక్రమంలో కుప్పానగర్ మాజీ సర్పంచ్ శంకర్, శ్రీకాంత్, తదితరులు ఉన్నారు

# పోడు భూముల పట్టాలు పంపిణీలో రైతులకు అన్యాయం

**బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు రాంబాబు నాయక్**



**శుభ తెలంగాణ :** గూడూరు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు రాంబాబు నాయక్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పోడు భూముల పట్టా పంపిణీలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని భూసర్వే లోపం వల్ల రైతులకు అన్యాయం జరిగిందని,ఒక రైతుకు దాదాపు 10ఎకరాలు భూమి ఉంటే పట్టా పాస్ పుస్తకంలో 1 లేదా 2 ఎకరాలు మాత్రమే రావడంతో ప్రజలు ఆందోళన పడుతున్నారని ప్రతిసారి రైతులను కేసిఆర్ మోసం చేస్తున్నాడని ఇప్పటికైన నష్టపోయిన రైతులకు తిరిగి భూసర్వే నిర్వహించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఈసం నరేష్.బాలు. ఉపాధ్యక్షులు బొట్టు రమేష్. కార్యదర్శి కోటేష్.మండల అధ్యక్షులు అభిరాం.నరేష్. సుందర్. తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా దేవరకొండ మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు





**శుభ తెలంగాణ :**చింతపల్లి మండల కేంద్రంలో చింతపల్లి ఎక్స్ రోడ్ మీద దేవరకొండ మాజీ ఎమ్మెల్యే బాలు నాయక్ జన్మదిన వేడుకలు సందర్భంగా రక్తదానం ఇచ్చారు అన్ని దానాల కన్న రక్తదానం గొప్ప నైనది దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనవత్ బాలు నాయక్ ప్రజాప్రతినిధులు, నాయకుల మధ్య ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కేక్ కట్ చేశారు. నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గం లోని వివిధ గ్రామాలకు చెందిన , నాయకులు, ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువా తో సన్మానం చేశారు . ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొందురి భవాని పవన్ కుమార్ , చింతపల్లి సర్పంచ్ ముచర్ల యాదగిరి , ఉప సర్పంచ్ సలీం, కాసారాపు శ్రీను, అంగిరేకుల నాగబుషన్,నల్లవెల్లి సదానందం, లింగంపల్లి వెంకటయ్య జా%శీ%గీర్, చెట్లపల్లీ ప్రసాద్, మల్లారెడ్డి, అబ్బాస్,నరసింహ,రవి, షాబు, కొప్పుల శ్రీను, చాట్ల కిషన్, కొండల్, వెంకటయ్య దొంతగొని సత్తయ్య ,దూదిమెట్ల విజయ్ , కొటేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# చెడు వ్యాసనాలకు దూరంగా ఉండాలి

**శుభ తెలంగాణ :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా మండలం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మార్వాడి లైన్ లో క్రాంతి కళా బృందం వ్యవస్థాపకులు వెంకటాచారి బృందం పలు సామాజిక అంశాలపై పరిసరాల పరిశుభ్రత, గంజాయి, మద్యం మత్తులో జరిగే సంఘటనలు, బాల్య వివాహాలు, ప్రైవేట్ లోన్ లతో యువకుల ఆత్మహత్యలు, బడిడు పిల్లలు పాఠశాలకు వెళ్లాలని ప్రజలకు అట మాట పాట ద్వారా తెలియజేసారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కృష్ణ గౌడ్ మాట్లాడుతూ నేటి యువత చెడు వ్యాసనాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అలాంటి పిల్లలను తల్లిదండ్రులు గమనిస్తూ వారిని సరైన మార్గంలో వెళ్లేలా చూడాలని అన్నారు. అలాగే రానున్న వర్షాకాలంలో మన బస్తి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని అనారోగ్యలకు గురికాకుండా ఉండాలని ప్రజలను కొరారు.ప్రతి డివిజన్ లో స్థానిక ప్రజాప్రతినిధులు బస్తి పెద్దలు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్యవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఏ ఐ ఎఫ్ బి మేడ్చల్ జిల్లా కార్యదర్శి జంగిడి శ్రీనివాస్ కాప్రా మండల కార్యదర్శి రుద్రవెల్లి బబ్లు,జర్నలిస్ట్ అంబాల విష్ణు,ఆకవరం బాలు, కోడూరి శ్రవణ్, జహంగీర్ కళాకారులు ఆంజనేయులు, మల్లేష్ , యాదయ్య,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## గురుపౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎంపీపీ ముత్తినేని



**శుభ తెలంగాణ :**ఆలయ ధర్మకర్త నల్లగట్ల సత్య ప్రకాష్- జ్యోతి దంపతులను సన్మానించిన లైన్స్ క్లబ్ కమిటీ సభ్యులు అశ్వాపురం మండలంలో ఎస్సీ కాలనీలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం నందు గురుపౌర్ణమి సందర్భంగా ఆలయంలో ఆలయ ధర్మకర్త నలగట్ల సత్యప్రకాష్-జ్యోతి దంపతులచే ప్రత్యేక పూజలు నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపీపీ ముత్తినేని సుజాత చేతుల మీదుగా ప్రత్యేక పూజలు నిర్వహించగా అనంతరం అంగరంగ వైభవంగా ముత్తినేని రాహుల్-తేజస్వి దంపతులు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులందరికీ అన్నం వడ్డించడం జరిగింది ఈ కార్యక్రమంలో నంబూరు వెంకన్న దంపతులు, భూక్య చెందులాల్ దంపతులు, అరుణాచారి దంపతులు, దోసపాటి పిచ్చేశ్వరరావు,గాజుల రమేష్ దంపతులు లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ పూర్ణచంద్రరావు సెక్రటరీ మీరా హుస్సేన్ ట్రెజరర్ అడబాల నాగేశ్వరరావు, తారా ప్రసాద్, ఎస్సీ కాలనీ యూత్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## పిల్లల చదువుల కోసం ఆర్థిక సాయం

**ఎన్ఆర్ఐ పిలిసేంటి మురళి దంపతులు**

**శుభ తెలంగాణ :**చింతపల్లి మండలనికి చెందిన ముత్యాలి వాళ్ల పెద్ద కుమార్తె నాగమణి భర్త. ఆరు నెలల క్రితం చనిపోయారు ఆమెకు ఇద్దరు పిల్లలు వున్నారు వాళ్ళ చదువుల కోసం స్కూల్ లో వేద్దాం అని పోతే స్కూల్ ఫీజు 12,వేల రూపాయలు ఖర్చు అవుతుందని చెప్పారు ఆ విషయం తెలుసుకున్న పాలగొని వినోద్ గౌడ్ నెల్వలపల్లీ ఉప సర్పంచ్ ఆయనకు తెలిసిన పౌండేషన్ కు చెప్పారు ఆ విషయం తెలుసుకున్న ఎన్ఆర్ ఐ పిలిసెంటి మురళి, జ్యోతి దపంతులు పిల్లల చదువుల కోసం సోమవారం రోజున 12,వేల రూపాయలు అందజేశారు

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com